తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
12 జనవరి 2025
పేజీలు : 08



# సరస్వతి అంతర్వాహిని పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి : మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) :
భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. మే 15 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్లను సమీక్షించేందుకు శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని శ్రీధర్ బాబు సూచించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. పుష్కరాల ఏర్పట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, శానిటేషన్ పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా కృషి చేయాలని అన్నారు. తెలంగాణా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రల కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి ప్రవంతి కలిసే చోటు అత్యంత పవిత్రమైన సంగమమని ఆయన గుర్తు చేసారు. 'స్నాన ఘట్టాలను ఆధునికంగా నిర్వించాలి, రోడ్లను పునర్మించి, విస్తరించడం, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగం పూర్తి చేయాలి. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలి. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి సిద్ధం చేయాలి. ఆలయ పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా ఎక్కడ రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలి. పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుంది. దేవాదాయ, నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవిన్యూ, టూరిజం, ట్రాన్స్ కో, ఆర్టీసి అధికారులంతా కలిసి ఎక్కడా ఇబ్బంది లేకుండా మిగతా 3లో..



## ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనం సాక్షి)
రైతు భరోసా,,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన చేసి, జాబితా తయారిప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన

మిగతా 2లో..

# ఎన్టీపీసీ-రామగుండం-తెలంగాణ ప్రాజెక్టు..

◆అధికారులతో ఇంట్రాక్షన్ సమావేశం..



గోదావరిఖని, జనంసాక్షి:
ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణ ప్రాజెక్టు అధికారులు ఇంట్రాక్షన్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఎన్టీపీసీ టీటీఎస్‌లోని మిలీనియం హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీపీసీ ఆర్ఈడీ చందన్‌కుమార్ సమంత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్ 1988లో రామగుండం నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించానన్నారు. వివిధ ఎన్టీపీసీ పవర్ స్టేషన్‌లలో వివిధ హోదాలలో విధులు నిర్వహించానన్నారు.ఈ నెల 4న రామగుండం అండ్ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్‌స్టేషన్‌ల హెడ్‌గా బాధ్యతలు స్వీకరించానన్నారు. ఎన్‌టిపిసి గీత్‌తో దీపం వెలిగించి, ఎన్‌టిపిసి రామగుండం అండ్ తెలంగాణ పనితీరుతో పాటు రామగుండం చుట్టుపక్కల పర్యావరణ పరిరక్షణ, సిఎస్‌ఆర్‌లో చేసిన వివిధ పనులతో పాటు స్థూలదృష్టిని చూపించే ప్రదర్శనతో ఈవెంట్ ప్రారంభించారు.రామగుండం ప్రాజెక్ట్ హెడ్, మీడియాతో తన ప్రసంగంలో మొదటి పవర్ స్టేషన్‌కు తిరిగి వచ్చినందుకు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశాం. రామగుండం ప్రాముఖ్యతను, ఎన్టీపీసీ అతిపెద్దదని, దక్షిణ భారతదేశంలో మొదటి తరం పవర్ స్టేషన్‌లలో ఒకటన్నారు. రామగుండం ప్రాజెక్ట్ హెడ్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు భిలాయ్, ఆరావళి పవర్ కంపెనీ, నబీనగర్ ప్రాజెక్ట్ హెడ్‌గా పనిచేశానన్నారు. ఎన్టీపీసీతో తన ప్రయాణం గురించి వివరించారు.ఎన్టీపీసీ వృద్ధిలో ప్లాంట్ క్రియాశీల పాత్రను ఆయన నొక్కిచెప్పారు. ప్రత్యేకించి తెలంగాణ ప్రాజెక్టును అత్యాధునిక సాంకేతికతలను జోడించి, దాని స్థానాన్ని మరింత బలోపేతం చేశామన్నారు.

ఎన్టీపీసీలో ఇటీవల రామగుండం 40 సంవత్సరాల కార్యాచరణ నైపుణ్యాన్ని, ఎన్టీపీసీ విద్యుత్ రంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మైలురాయిని కూడా ప్రస్తావించింది. 40 సంవత్సరాలుగా ఎన్టీపీసీతో కలిసి పనిచేస్తున్న మీడియా దీర్ఘకాల మద్దతును ఆయన అభినందించారు.నిరంతర సహకారం నిరీక్షణను వ్యక్తం చేశారు.ఇరుపక్షాల దృక్కోణాలను చేర్చడం, ఖచ్చితమైన, సమగ్ర సమాచారాన్ని నిర్ధారించడం ద్వారా పారదర్శకతను కొనసాగించడం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. సమాజం యొక్క 'నాల్గవ స్తంభం' అయిన మీడియాతో ఎన్టీపీసీతో సంబంధాన్ని బలోపేతం చేయడానికి, దేశం పురోగతి, అభివృద్ధికి కలిసి పనిచేయడానికి ఈ సంఘటన ఒక అవకాశాన్ని గుర్తించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓపీ (ఆర్ అండ్ టీ) సీకే సమంత, జీఎం (ఓ అండ్ ఎం) ఏకే త్రిపాఠి, రామగుండం, జీఎం (ఓ అండ్ ఎం) ఏఆర్ డాష్, జీఎం (మెయింటనెన్స్) సంపత్, జీఎం (సీ అండ్ టీ) సంతోష్‌తివారీ, జీఎం(ఆపరేషన్స్) కేసీ సింఘారాయ్, హెచ్ఓహెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఏజీఎం (టీఎస్) డీఎస్ రావత్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వివిధ సమస్యలను చర్చించారు. హెచ్ఆర్ యాష్ యుటిలైజేషన్, ఈఎంజీ నుండి ఇతర సీనియర్ అధికారులు, 50 మందికి పైగా రిపోర్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ..

◆ రూ.15 కోట్లతో గదుల నిర్మాణం..

◆ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..



గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి రామగుండం ఏరియా-1 అద్వర్యంలో చౌరస్తా సమీపంలో 'నూతన షాపింగ్ కాంప్లెక్స్' నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలిఠాకూర్ , రామగుండం నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, ఏసీపీ మడత రమేష్, ఆర్‌జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ముఖ్యఅథితులుగా హాజరయి భూమిపూజా నిర్వహించారు.ఈ సందర్బంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ఇండస్ట్రియల్ ఏరియాలో గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గోదావరిఖని నగర అభివృద్దే ద్యేయంగా చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా చౌరస్తా సమీపంలో

మిగతా 2లో..




# షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ..

◆ **రూ.15 కోట్లతో గదుల నిర్మాణం..**

◆ **రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..**

గతంలో మున్సిపల్ ఆద్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో చిన్నచిన్న షాపులు కోల్పోయిన వారికి సింగరేణి స్థలాన్ని గాంధీనగర్‌లో తాత్కాలిక షాపులు నిర్మించి ఉపాధి కల్పించారన్నారు. వాటిని తిరిగి మున్సిపల్ అద్వర్యంలో తొలగించి నూతన షాపింగ్ మాల్ నిర్మించటానికి ఈ స్థలంలో సుమారు రూ.15 కోట్ల వ్యయం తో సుమారు 344 రూములను సింగరేణి సంస్థ నిధులతో నిర్మించ టానికి శనివారం భూమి పూజ చేశారు.ఈ కాంప్లెక్స్ ద్వారా గోదావరి ఖని నగరానికి కొత్త రూపు తీసుకొస్తుందని తెలిపారు.ఇదే విధంగా గోదావారిఖని అభివృద్ధి కోసం అనేక పనులను చేపట్టటం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా 500మెగావాట్ల సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్ అండ్ సోలార్ ప్లాంట్‌ను మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో ఏర్పాటు చేయబోతున్నారని తద్వారా మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, మున్సిపల్ కార్పొరేటర్స్ మహంకాళీ స్వామీ, పెద్దేల్లి తేజశ్వని-ప్రకాష్, కొలిపాక సుజాత, దుబాసి లలిత, పాతిపెల్లి ఎల్లయ్య, ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, డిజీఎం (పర్సనల్) కిరణ్‌బాబు.అధికారులు డి.వి.రావు, ఆంజనేయ ప్రసాద్, వరప్రసాద్,అంజనేయులు,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నేతన్నలు..



తంగళ్ళపల్లి జనవరి 11(జనం సాక్షి).

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నేతన్నలకు అభయ హస్తంలో మూడు పథకాలను అమలు పరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడానికి హర్షిస్తూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత మరమగ్గాల కార్మికులకు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం చేనేత అభయ హస్తం లో భాగంగా పలు పథకాలను అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. నేతన్న పొదుపు చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకం కాలపరిమితి 36 నెలల నుండి 24 నెలల వరకు తగ్గించారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు తమ వేతనంలో 08 శాతం జమ చేస్తే ప్రభుత్వం వాటా 16 శాతం జమ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మరమగ్గాల కార్మికులు తమ వేతనంలో 08 శాతం జమ చేస్తే, ప్రభుత్వ వాటా 08 శాతం జమ చేయడం జరుగుతుందని, కార్మికుని వాటా గరిష్టంగా 1200 జమ చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు. చేనేత మరమగ్గాల కార్మికులకు నేతన్న భద్రత ద్వారా మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షలు అందించడం జరుగుతుందని వృత్తిలో ఉండి వయసుతో సంబంధం లేకుండా కార్మికులకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు రావెల్లి ఆనందం, అంకారపు మహేష్ ,అశోక్,లక్ష్మీనరస్సు, నారాయణ, గంగాధర్, శ్రీధర్, కార్మిక సంఘాల నాయకులు, చేనేత పవర్ లూమ్ కార్మికులు పాల్గొన్నారు.



# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం..

ఇబ్రహీంపట్నం ,జనవరి 11,( జనంసాక్షి)

మండలంలోని వేములకుర్తి గ్రామంలో యువత కొరకు వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను కాంగ్రెస్ నాయకులు పెంట లింబాద్రి నిర్వహించారు. ఈ సందర్భంగా లింబద్రి మాట్లాడుతూ వాలీబాల్ టోర్నమెంట్ కొరకు 11 టీములు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని , పోటీలో గెలిచిన మొదటి , రెండవ టీములకు కప్ లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



## పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్ జనవరి 11 (జనంసాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని నూతన పెట్రోల్ పంపును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, యువతకు ప్రభుత్వము ఎన్నో ఉపాధి కార్యక్రమాలు చేపడుతుంది, తెలంగాణలోనే యువత బతకడానికి, పోరుగు దేశం పోకుండా మన రాష్ట్రంలోనే ఐటీ కంపెనీలు, ఇక్కడనే ఏర్పడ్డాయి విదేశాలకు కూడా వెళ్లినవసరం లేదు, ఏదో ఒక వ్యాపారం చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఇక్కడే ఉండొచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, ఒరగంటి తిరుపతి, బాల్సాని శ్రీనివాస్ గౌడ్, గజ్జల రాజు, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, సాధుల్ పప్పా, బండి శ్రీకాంత్, పెట్రోల్ పంపు నిర్వాహకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ ఎన్.ఎస్.యు.ఐ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్..**



కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) : రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని ఇది ప్రజాస్వామ్యం మంచి పరిణామం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపాలన, ఇందిర రాజ్యం తెస్తాం అని అధికారం లోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గుండా రాజ్యం, ప్రతిపక్ష పార్టీల పైన దాడులతో దాబాయించి పాలన చలాయి స్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో నల్గొండ అభివృద్ధి మీద బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దైర్యం లేక కాంగ్రెస్ పార్టీ తన గుండాలను పంపి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అనిమోసపూరితమైన పథకాలతో, ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని తన వైఫల్యాల మీద ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ మీద, పార్టీ కార్యకర్తల మీద, నాయకులపైన భౌతికంగా దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రానున్న రోజులలో తగిన విధంగా బుద్ధి చెబుతారని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇలాంటి దాడులను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఉందని అనవసరంగా మా జోలికి వచ్చిన కార్యా లయాల దాడులు చేసిన తగినట్లుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు తగిన గుణపాఠం చెబుతారని పోలిసులు కూడ ఇలాంటి చర్యలను ప్రోత్సహించే విధంగా కాకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వారి వెనుక ఉన్న దాడులకు ఉసుగొలిపిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందన్నారు,ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న జయంతిసభలో: ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మహనీయుల చరిత్ర మరుగునపడొద్దు**




శంకరపట్నం జనవరి 11 జనం సాక్షి

స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆ మహనీయుడి చరితకు ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వడ్డె ఓబన్న చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ 10 వేల మందితో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో పోరాడిన చరిత్ర ఓదన్నకు ఉందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఓబన్న అని కీర్తించారు. ఓబన్న వీరగాథను, చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం, జాతుల విముక్తి కోసం ఉద్యమించిన మహనీయులు ఎంతో మంది ఉన్నారని, అయితే వారికి సంబంధించిన చరిత్రను భావితరాలకు అందించక పోవడం వల్ల వారు తగిన ప్రాచుర్యం పొందలేకపోతున్నారన్నారు. ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. వడ్డే కులస్తుల సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బస్వయ్యగౌడ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు మంజల శ్రీనివాస్, మంజల రమేష్, ఉపాధ్యక్షులు చల్ల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట రవి, జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి సంతోష్ కుమార్, ప్రచార కార్యదర్శి కొమ్మ రాజుల మహేష్, సభ్యులు చల్ల రాజు, కల్లూరి ఓదెలు, శివరాత్రి శ్రీనివాస్, బోదాసు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, మెట్టుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గొట్టె మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.శ్రీనివాస్, ఎండీ ఇసామొద్దీన్, బండారు తిరుపతి, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి అంతర్వాహిని పుష్కరాలు

# ఘనంగా నిర్వహించాలి

### మంత్రి శ్రీధర్ బాబు

ఏర్పాట్లలో పాలు పంచుకోవాలి. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన నూతన బస్ స్టేషన్ ను నిర్మించాలి. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలి. వీటి కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. కొత్త జనరేటర్ సెట్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలి. ఫిబ్రవరి 7 నుంచి 19 వరకు నిర్వహించనున్న కుంభాభిషేకం పనులను కూడా ఎక్కడా లోపం లేకుండా చేపట్టాలి. సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషన్ రామకృష్ణారావు, ఎస్ ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్, ట్రాన్స్ కో ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల, డిపిఒ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత అభయ హస్త పథకం నేతన్నలకు వరం

శంకరపట్నం జనవరి 11 జనం సాక్షి:
ప్రభుత్వం చేనేత అభయహస్త పథకం జీవనో విడుదల చేసిన సందర్భంగా కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లి చేనేత సహకార సంఘం ఇన్చార్జి పర్సన్ వెల్దండి వెంకటరమణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జోళి శాఖ మంత్రి నాగేశ్వరరావు ఐఏఎస్ శైలజ రామయ్యర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్న భరోసా లకు సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలో 1974 సంవత్సరంలో పద్మశాలి సంఘంఏర్పాటు చేసినారు అప్పటినుండి నేటి వరకు ఎంతో మంది కార్మికులకు ఉపాధి పొంది ఉన్నారు. నేతన్న పొదుపు నిది ద్వార సొసైటీ పరిధిలోని చేనేత కార్మికులకు తమ వేతనం నుండి 8% పొదుపు, గరిష్టంగా 1200 పొదుపు పొదుపు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద 16% జమ చేస్తుంది. తద్వారా చేనేత కార్మికులకు లబ్ది పొందుతారు. చేనేత వృత్తిలో ఉన్న చేనేత కార్మికులకు ఉచిత జీవిత బీమా పథకంలో నమోదు చేసుకున్న చేనేత కార్మికుడు ఏదైనా కారణం చేత మరణించిన వారి నామినికి 5లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని పేర్కొన్నారు. నేతన్న భరోసా చేనేత వృత్తిలో ఉన్న చేనేత కార్మికులకు సంవత్సరానికి 18000 అనుబంధ కార్మికులకు సంవత్సరానికి 6000 ఇట్టి పథకం ద్వారా లబ్ది చేరుతుందని, ఈ మూడు పథకాలతో పద్మశాలి కుల బాంధవుల జీవితం మెరుగుపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సందుపట్ల జనార్ధన్, డైరెక్టర్లు వేముల రామ చంద్రం, శంకరయ్య, బడుగు సప్ప, మేనేజర్ వెల్దండి వెంకటరాజ్యం, అకౌంటెంట్ తుమ్మ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఆడెపు కనకయ్య, చిమ్మని సదానందం, కార్మికులు బైరి శ్రీనివాస్, రాజు, నారాయణ, స్వామి, సత్తయ్య, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శుభోదయ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

తంగళ్ళపల్లి జనవరి 11 (జనం సాక్షి).
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టత ను విద్యార్థులకు వివరించామన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశికి ప్రవేశించడం మూలంగా మకర సంక్రాంతి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు, అనంతరం భోగి మంటలు వేసి ఆనంద ఉత్సాహాల నడుమ నృత్యాలు చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కనువిందు చేశారు. హరిదాసు ఆట,పాటలతో చూపరులను మంత్రముగ్ధులను చేశారు.

## కార్మికులకు దుప్పట్ల పంపిణీ

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్న వలస కార్మికులకు కార్మిక నాయకుడు చిలువేరు స్వామి తమ సొంత



ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పొట్టకూటి కోసం వేరే జిల్లాల నుండి వలస వచ్చిన కార్మికులు సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కాంట్రాక్టర్ల వద్ద, తాపీ మేస్త్రి ల వద్ద దినసరి కూలీలుగా పనిచేస్తున్నారన్నారు. చిన్న చిన్న కుటీరాలు ఏర్పాటు చేసుకుని వాటిలో జీవనం సాగిస్తూ ఎండ, వాన,చలికి, ఇబ్బంది పడుతూ ఉండటం వలన నా వంతు సహాయంగా కొంతమందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇలా చాలామంది కనీస సౌకర్యాలు లేక వలస కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 2000 ఎకరాల ప్రభుత్వ భూమిని బిఆర్ఎస్ వల్లే ఆక్రమించుకున్నారు

ముస్తాబాద్ జనవరి 11 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో ప్రజల సొమ్మును కాజేసిన కేటీఆర్, ఇప్పటికే జిల్లాలో 2000 ఎకరాల ప్రభుత్వ భూమి బిఆర్ఎస్ పార్టీ ఆధీనంలో ఉంది, నిరుపేదలకు ఇవ్వవలసిన భూమిని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు సమాచారం ఉంది, తప్పు చేసిన వారిని శిక్షించాలి పిచ్చి లేచినట్లు మాట్లాడుతూ నవు నువ్వు తప్పు చేయకనే పోతివి. నీకేం భయం, తెలంగాణ కోసం నువ్వు ఏమి కూడా పనిచేయలేదు, తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ తల్లి తెలంగాణ పేరు చెప్పి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నావు,



అది ప్రజలు గమనిస్తున్నారు నీ ఆటలు రాష్ట్రంలో ఇక సాగవు సంవత్సర కాలంలో ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుంది ప్రజలు గమనిస్తున్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, దీటి నరసింహులు గుండెలు శ్రీనివాస్ గౌడ్ కొండల్ రెడ్డి ,భాను, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రంజాన్ నరేష్, శేఖర్, సత్యం గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు

## కంఫర్ట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు అర్నకొండ సౌమ్య, వినయ్ కార్యక్రమాన్ని ప్రారంభించి అంతరించిపోతున్న మన తెలుగు




పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతి సంప్రదాయలను కాపాడాల్సిన బాధ్యత ఉంద న్నారు. ఈ సందర్భంగా వేసిన రంగ వల్లులు అందరిని పలువురు విద్యార్థులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పర్వీన్, భారతి, లక్ష్మి, జోత్స్న, సంధ్య, వసంత, శిరీష, కవిత, చందరు, సౌదున్య, మౌనిక, విజయలక్ష్మి, రవలి, రక్షిత, సలేహా బేగం, కుమార్ పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థికి నగదు ప్రోత్సాహం అందజేత

మంథని, (జనంసాక్షి) : కృష్ణవేణి టాలెంట్ స్కూల్ హిల్ - ఫోర్ట్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను అంగ రంగ వైభవంగా జరిపించారు. ఎస్ ఎస్ సి - 2024 ఫలితాలలో రామగిరి మండలం లోనే 10/10 జిపిఏ సాధించిన కృష్ణవేణి ఆణిముత్యం కొలిపాక కృష్ణ మనోహర్ కి 10,116/- క్యాష్ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 516రూ..లు, ద్వితీయ బహుమతి 316/-, తృతీయ బహుమతి 216/- లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు 116/- రూ.లు లని ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆర్ జి త్రీ జనరల్ మేనేజర్




సతీమణి, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, ఎస్ ఓ టు జనరల్ మేనేజర్ సతీమణి గీతా రాణి , కలవచర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ జడ్పిటిసి గంట. పద్మ - వెంకట రమణ రెడ్డి, సేవా సెక్రటరీ మల్లీశ్వరి గారు, సేవా జాయింట్ సెక్రటరీ ఉమా దేవి సేవా మెంబర్ అశ్విని చే ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం

**వేదమంత్రాలు చర్ల మధ్య జరిగిన ఉత్సవం**

**గ్రామంలో కోనసాగిన స్వామి వారి పల్లకి సేవ**

**ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు**

**దాతల సహకారంతో అన్నప్రసాధ వితరణ**



ఇబ్రహీంపట్నం, జనవరి 11 ,(జనంసాక్షి) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదావరి రంగ నాయకుల కళ్యణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అలయ కమిటీ సభ్యులు అలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 27 వ రోజు పురస్కరించుకుని కళ్యాణం ఏర్పాటు చేయగా వేదార్చకులు తిరుమలగిరి శ్రీ కొండమాచార్యులు,సామజి నవిన్ చార్యులు శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి, అలివేలు మంగమ్మ, గోదరంగనాయకుల ఉత్సవ ముర్తులను ప్రత్యేక పల్లకిలో గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహెూత్సవం నిర్వహించి. కళ్యాణ మండపానికి భాజా భజంతులతో ఎదుర్కొని వచ్చారు. అనంతరం స్వామివార్లకు స్వస్తి పుణ్యా వచనము, జిలకర బెల్లం ,యజ్ఞోపవీతం, బాసింగ ధారణ అనంతరం స్వామివారి పుస్తె మటుకు కట్టించి కళ్యాణం కనుల పండగ నిర్వహించారు. స్వామివారి ఎదుర్కోలు మహెూత్సవంలో భాగంగా అర్చకుల గ్రామస్తుల నృత్యాలు కొనసాగాయి.అనతరం మహిళలు స్వామివారికి అమ్మవారికి ఓడిబియాని సమర్పించారు. భక్తులు స్వామివారిలను అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం పంచ హారతి నక్షత్ర హారతి అర్చకులు భక్తులకు ఇచ్చి. ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, సహకారసంమ చైర్మన్ అంకతి రాజన్న, తాజామాజీ సర్పంచ్ సున్నం నవ్యశీ,మాజీ ఎంపీటీసీ పెంట లక్ష్మీ, నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి,అరె రమేష్ అలయకమిటి సభ్యులు సున్నం భుమన్న, రాధరపు దేవదాస్, కోటగిరి శ్రీనివాస్, గుడ్ల శ్రీకాంత్ , కత్రోజ్ సాయికృష్ణ,అరె నరేంధర్, బర్కం సత్యం, ఎడిపెల్లి భుమన్న తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌కు ఉపాధ్యాయుల ఎడ్యుకేషనల్ టూర్

బోధన్, జనవరి 11 ( జనంసాక్షి ) :
ఉపాధ్యాయుల క్షేత్ర పర్యటనలో భాగంగా ఎడ్యుకేషనల్ టూర్ లో శనివారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు వరంగల్ జిల్లాలోని పర్యాటక కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వ హైస్కూల్ జేసి రాకాసిపేట్ స్కూల్ కాంప్లెక్స్ బోధన్ నుండి ఉపాధ్యాయులు వరంగల్ జిల్లాలోని కాకతీయుల కోట, వేయి స్తంభాల గుడి, పాకాల చెరువు, రామప్ప గుడి, లక్నవరం చెరువును సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ నెమలి సంజీవ్ కుమార్, పాటల శ్రీనివాస్, శ్రీలక్ష్మీ, బాలాజీ, అబ్బయ్య, రాజన్న, కిషోర్, స్వరూపరాణి, పద్మజ్యోతి,శిరీష, శ్యామల, లీల తదితరులు పాల్గొన్నారు.




# బోధన్ పట్టణంలో కామ్రేడ్ శావులం సాయిలు 29వ వర్ధంతి

బోధన్, జనవరి 11 ( జనంసాక్షి ) :
బోయిన్ పట్టణంలో కామ్రేడ్ శావలం సాయిలు 29వ వర్ధంతి వేడుకలను ప్రజా పంథా నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు బోధన్ పట్టణంలోని హెడ్ పోస్టు ఆఫీస్ వద్ద కామ్రేడ్ శావులం సాయిలన్న 29వ వర్ధంతి సందర్భంగా ప్రజాపంథా పార్టీ జెండా గద్దె వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలను వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం - ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ, కామ్రేడ్ శావులం సాయిలన్న మహెూన్నతమైన ఆశయాల సాధన కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జి సీతారాం, ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి. నాగమణి, బీపాషా బేగం, టియుసిఐ జిల్లా నాయకులు రెహానా బేగం, బోధన్ పట్టణ నాయకులు ఎండి. ఇర్షాద్ మరియు పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఎస్సై రామ్మోహన్



తంగళ్ళపల్లి జనవరి 11 (జనం సాక్షి): తంగళ్ళపల్లి మండలం,అంకిరెడ్డి పల్లె గ్రామ శివారులో ఆటో, టాటా యోధ మినీ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు కానిస్టేబుల్ నరేందర్ తో కలిసి ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. ఆటో డ్రైవర్ వారణాసి నరేష్ బదనకల్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని సేకరించి దుబ్బాకకు చెందిన విభూతి రాజేష్ కు అమ్ముతున్నానని తెలిపాడు. అదే సమయంలో మరొక వాహనం టయోటా యోధ మినీ వ్యాన్ లో సోదాలు చేయగా దుబ్బాక కు చెందిన విభూతి రాజేష్ రేషన్ బియ్యం అక్రమ దందా చేస్తూ అనుమతులేని ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని ఆటో, మినీ వ్యాన్ ను సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

# శ్రీ మాధవి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఎడపల్లి, జనవరి 11 ( జనంసాక్షి ) :
ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మాధవి సురేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పండుగ ప్రాముఖ్యత అంశాలను విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు చూపించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆచరించే సాంప్రదాయాలను, పండుగ ద్వారా వచ్చే ప్రయోజనాలు, పండుగ సందర్భంగా నిర్వహించే ఆచారాలను చిన్నారులచే ప్రత్యేక వేషధారణ ద్వారా విద్యార్థులకు సంపూర్ణంగా వివరించారు. అలాగే పిండివంటలను వండి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా శ్రీ మాధవి పాఠశాల కరస్పాండెంట్ మాధవి మాట్లాడుతూ, పాఠశాలను స్థాపించి 25 వసంతాలు పూర్తి అవడం జరిగిందని, పాఠశాలలో అభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, సంస్కృతి





సాంప్రదాయాలను విద్యార్థి దశ నుండి విద్యార్థులకు వివరించేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మాధవి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సురేష్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# భాజపా 8 మండలలా నూతన అధ్యక్షుల నియామకం..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనంసాక్షి).: రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీ 8 మండలాల అధ్యక్షులను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ప్రకటించారు. అధ్యక్షులు నియామకానికి జిల్లా ఎన్నికల అధికారిగా ఎన్వి సుభాష్, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా గోపు బాలరాజు నియమించినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎనిమిది మండలాల అధ్యక్షులు, ఎనిమిది మండలాలకు జిల్లా కౌన్సిలర్ సభ్యులను ప్రకటించారు. దీనిలో భాగంగా వేములవాడ పట్టణ అధ్యక్షుడిగా రాపల్లి శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నాగుల మల్లేశం, వేములవాడ రూరల్ అధ్యక్షులుగా బూరుగుపల్లి పరమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జక్కుల తిరుపతి, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులుగా బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చిట్టిపల్లి వెంకటేశ్వరరావు, కొనరావుపేట మండల అధ్యక్షులుగా మిరియాలకార్ బాలాజీ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గొట్టేరు రామచంద్రం, చందుర్తి మండల అధ్యక్షుడుగా మొకిలే విజేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పొంచేట్టి రాకేష్, కతలాపూర్ మండల అధ్యక్షులుగా మల్యాల మారుతి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మహేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులుగా విన్నమనేని శ్రీధర్ రావు,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కోల ఆంజనేయులు, వీర్నపల్లి మండల అధ్యక్షులుగా లకపతి




నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గురుకుల దేవేందర్ రెడ్డిలు నియామకమైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, లతో పాటు నూతనంగా నియామకమైన మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు,నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ యువజన విభాగం

## గంభీరావుపేట మండలం కమిటీ నియామకం..

గంభీరావుపేట జనవరి 11 (జనం సాక్షి):
జాతీయ బిసి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ గంభీరావుపేట్ మండల కమిటీ నియమిస్తూ, ప్రకటన విడుదల చేశారు. మండల అధ్యక్షులుగా లింగన్నపేట గ్రామానికి చెందిన మోతే వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కొత్తపెల్లి గ్రామానికి చెందిన పెద్దూరి గణేష్, ప్రధాన కార్యదర్శిగా గంభీరావుపేట గ్రామానికి చెందిన దేశెట్టి రాజశేఖర్, కార్యదర్శిగా తోకల రవి, సహాయ కార్యదర్శిగా పుల్లూరి సంతోష్, కోశాధికారిగా బిందె శివశంకర్, కార్యవర్గ సభ్యునిగా ఎర్ర సంతోష్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్ మరియు కొండ్రాపేట మండల ప్రధాన కార్యదర్శి నాగర్ల మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు మరణించడం దురదృష్టకరం..

- బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య..



గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.2వ గనిలో కోల్‌కట్టర్ కార్మికుడు గొల్లపల్లి నరేష్ (32) మస్టర్ బుక్ చేసుకుని విధులు నిర్వహించటానికి ప్రిపరేషన్ అవుతున్న సమయంలో గనిపైనే కుప్పకూలాడు. శుక్రవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. హాస్పిటల్‌లో సరియైన వైద్యం అందక నరేష్ మరణించాడని, గని ప్రమాదంగా గుర్తించాలని, కుటుంబంలో ఒకరికి సూటబుల్ ఎంప్లాయిమెంట్ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.సింగరేణి వ్యాప్తంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం నిర్లక్ష్యవైఖరి..రక్షణ చర్యలు..నిబంధనలు పాటించకుండా యాజమాన్యం ఉత్పత్తి.. ఉత్పాదకతవైపు దృష్టి పెడుతున్నదన్నారు.యాజమాన్యం రక్షణ చర్యలు పటిష్ట పరచాలని..వైద్యం కొరకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్, పిట్ కార్యదర్శి తాట్ల లక్ష్మయ్య, ఎల్లావుల కోటయ్య, జాయింట్ సెక్రెటరీ, చీకట్ల మల్లేశం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సయ్య గౌడ్ సేవలకు నంది పురస్కారం..

గంభీరావుపేట జనవరి 11 (జనంసాక్షి):
తెలుగు వెలుగు సాహితి కళావేదిక ఆధ్వర్యంలోహైదరాబాద్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని విశిష్ట సేవలకు గుర్తింపుగాతెలుగు వెలుగు నంది జాతీయ అవార్డును త్యాగరాయగాన కళ నిలయము నందు రాజన్న సిరిసిల్లకు చెందిన గంభీరావుపేట గ్రామవాసి మల్లు గారి నర్సయ్య గౌడ్ విశిష్ట సేవలకు గుర్తింపుగా బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు గత 46 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి విశిష్ట వివిధ రకాల సేవలను ప్రశంసిస్తూ ఈ సేవా రంగంలో ఇంకా ఉత్సాహంగా ఇంకా స్ఫూర్తిదాయకంగా సమాజానికి సేవలు కొనసాగింపుగా ఉండాలని అటువంటి ఉద్దేశం కొద్దీ ఈ నంది అవార్డును బౌకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అనేక సాహితీ సాంస్కృతిక విద్యా వైద్య కళా సేవా రంగాల్లో ఎన్విరామంగా స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేకమైనటువంటి సేవలకు ప్రశంసగా ఈ బహుమతి పొందడం ఆనందంగా ఉందని సందర్భంగా నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ అన్నారు.జాతీయస్థాయి నంది అవార్డు పొందడానికి సహకరించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు నర్సయ్య గౌడ్ తెలియజేశారు.

## కోడిపందాలు నిర్వహిస్తున్న చోటు పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఒక కోడి పుంజు స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ ఏసీపీ గోపతి నరేందర్..



కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :
కరీంనగర్ రేకుర్తి లో శనివారం రోజు కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్కోఫోర్స్ పోలీసులు దాడి చేసారు. ఈ ఘటనలో కొత్తపల్లి రేకుర్తి ఇందిరమ్మ కాలనీకి చెందిన సయ్యద్ బురాన్ (54), ఒక మైనర్ బాలుడు పట్టుబడగా, వారితో పాటు పందెం లో పాల్గొన్న కోడి పుంజును, ఐదు వందల రూపాయలను స్వాధీనం చేసుకుని కొత్తపల్లి పోలీసులకు అప్పగించామని కరీంనగర్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ గోపతి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిందితులపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

## నకిలీ సర్టిఫికెట్లతో దేవాదాయ శాఖలో పదోన్నతి..

### వేములవాడ నుంచి బదిలీపై వెళ్లిన ఏఈఓ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఈవో..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనంసాక్షి).
నకిలీ సర్టిఫికెట్లతో పదోన్నతి పొందిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్ రెడ్డి శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఆలయఈవో తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం ఆగస్టు వరకు వేములవాడ రాజన్న ఆలయంలో ఏఈఓ గా విధులు నిర్వర్తించిన హరికిషన్ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సాధారణ బదిలీల్లో భాగంగా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి బదిలీ అయ్యారు.అక్కడ రిపోర్ట్ చేసిన ఆయన కొద్దిరోజులే విధి నిర్వహణలో చేపట్టి తన ఆరోగ్య సమస్యల దృష్ట్యా దీర్ఘకాలిక సెలవు పెట్టినట్లు తెలుస్తుంది.రాజన్న ఆలయంలో సుదీర్ఘ కాలం పని చేసిన అయన బీహార్ రాష్ట్రంలోని మిథిలా కళాశాల నుండి డిగ్రీ చదివినట్లు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి సూపరిండెంట్ నుండి ఏఈఓగా పదోన్నతి పొందాడని గతంలో ఆలయ ఉద్యోగులు విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేశారు.విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపిన క్రమంలో హరికిషన్ నకిలీ సర్టిఫికెట్లను అందజేసి పదోన్నతి పొందినట్లు నిర్ధారించుకొని దీనిపై చర్యకై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారన్నారు.ఈ నివేదికను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు హరికిషన్ పై చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేయగా, అట్టి నివేదికను ద్వారా ఏఈఓపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆలయంలో పలు అంశాలకు సంబంధించి గతంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. తాజాగా ఏఈఓపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించడంతో, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పలువురు ఆలయ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.



## సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలి

### జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్

ఎడపల్లి, జనవరి 11 ( జనంసాక్షి ) :
సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించడంతో పాటు వాటిని విధిగా ఆచరించాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జడ్పీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ ఆధ్వర్యంలో ఐకేపీ కార్యాలయం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు జీవితంలో ఒక భాగంగా పండుగలను ఘనంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేయడంతోపాటు వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని మాణిక్ రజిత యాదవ్ స్పష్టం చేశారు. సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గులు వేసేందుకు వచ్చిన ప్రతి ఒక్క మహిళకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత ఎల్లయ్య యాదవ్, బోధన్ ఏఎంసీ డైరెక్టర్ జైతాపూర్ సింగల్ విండో చైర్మన్ కరటూరి సత్యనారాయణ చౌదరి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈ లింగం, మాజీ సర్పంచ్ పాల్ద భాస్కర్ రెడ్డి, ఎడపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బంజ కామప్ప, జనగం మోహన్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ సీనియర్ కార్యకర్త ఐరెండ్ల నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాస్, తూట్కూర్ రవీందర్రెడ్డి, మాజీ ఎంపీటీసీ శోభ, రెడ్డి, ఐకెపి సీఏ లు, మహిళలు పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

## సింగరేణిలో సులబ్ కాంప్లెక్స్‌లలో పని చేస్తున్న..

- సఫాయి కార్మికులకు సవరించిన వేతనాలు చెల్లించాలి..
- ఆర్థిక దోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులు..
- ఏఐటియుసి ఆర్‌జీ-వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణిలో సులభ్ కాంప్లెక్స్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల కు యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సవరించిన వేతనాలను కాంట్రాక్టర్ చెల్లించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సింగరేణిలో పని చేస్తున్న సఫాయి కార్మికుల కు యాజమాన్యం అక్టోబర్ 2024 నుంచి ప్రభుత్వ జీ.ఓ. నెంబర్ 108 ననుసరించి వేతనాలు సవరించిందని, దీని ప్రకారం జోన్ వన్‌లో ఉన్న రామగుండం రీజియన్ లో పని చేస్తున్న వారికి రూ.631.85 పై చెల్లించేందుకు యాజమాన్యం అక్టోబర్ లో ఉత్తర్వులు జారీ చేసిందని, కాని దీని ప్రకారం కాంట్రాక్టర్ లు చెల్లించడం లేదని 510/- రూపాయలు చెల్లించి ఆర్థిక దోపిడీ కి గురవుతున్నారని ఆయన




తెలిపారు.యాజమాన్యం స్పందించి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సులభ్ కాంప్లెక్స్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు సవరించిన వేతనాలను చెల్లించాలని, అదేవిధంగా పెరిగిన బకాయి వేతనాలు చెల్లించాలని, ఇట్టి ఉత్తర్వులను కాంట్రాక్టర్ అమలు చేసే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

# యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి ఉజ్వల భవిష్యత్తు!

◆ మేనేజ్మెంట్ ట్రైనీ శిక్షణ తరగతుల ముగింపులో జీఎం వెంకటయ్య



యైటీంక్లయిన్ కాలని జనవరి 11 (జనంసాక్షి) : యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తుల ఉందని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్స్టర్నల్ మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్, హైడ్రో జియాలజీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు నిమ్‌లో నిర్వహించిన ఇండక్షన్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా సంస్థ స్థితిగతులు, సంస్థను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలనే విషయాలను అవగాహన చేసుకొని, అందరు పని చేసినట్లుగా మూసా దోరణిలో కాకుండా మన వల్ల సంస్థకు కానీ ఉద్యోగికి కానీ ఉపయోగపడే విధంగా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానన్ని అందిపుచ్చుకుంటూ సంస్థలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ శిక్షణలో ఉన్న 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దరు హైడ్రో జియాలజీ ట్రైనీలకు రెండు వారాలపాటు సింగరేణి సంస్థలో వినియోగిస్తున్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం, బొగ్గు నాణ్యత, ఎస్.డిఎల్, ఎల్.హెచ్.డి యంత్రాలు, లాంగ్వాల్, పర్యావరణం, హెల్త్ అండ్ మెడికల్, పౌర సంబంధాలు, టర్మినల్ బెనిఫిట్స్, వెల్ఫేర్, సర్ఫేస్ మైనర్, కంటిన్యూస్ మైనర్, కమ్యునికేషన్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్, రెస్క్యూ, ఐటి, సర్వే విభాగాల పైన తదితర అంశాల పైన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం ఏం.రాముడు, డిజిఎం (నిమ్) ఎస్డీఎం హుస్సైనీ, డిజిఎం (సిమ్టార్స్) జీవీఎన్ విజయ్ కుమార్, డీజీఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనెల్) ఎస్.అనిల్ కుమార్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సేవా సమితి చైర్మన్ మనాలీ ఠాగూర్ జన్మదిన వేడుకలు

యైటీంక్లయిన్ కాలని జనవరి 11 (జనంసాక్షి) : మక్కాన్‌సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలీ ఠాగూర్ జన్మదిన వేడుకలు మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీర్జా అఫ్సర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శనివారం తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు బండారి సునీతసాంబయ్య ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు. నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు తోడుగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికై అనునిత్యం శ్రమిస్తుందన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలుపులో కీలక భూమిక పోషించిందన్నారు. నియోజకవర్గం లోని ప్రతి ఇంటిలో ఒక అక్కగా, చెల్లిగా, అమ్మగా కొనియాడబడుతున్న మనాలి రాజ్ ఠాకూర్‌కి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజి రెడ్డి, మాజీ కొండగట్టు చైర్మన్ జక్కుల దామోదర్ రావు, ఇరికి మహేష్, దాసరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

జనం సాక్షి, కథలాపూర్

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల ఊట్ పెల్లి గ్రామంలో కరీంనగర్ నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించినట్లు రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి తెలిపారు. అనంతరంజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి మాట్లాడుతూ యువకులు ఆటలో ఏవిధంగా స్ఫూర్తిగా గెలుపు కోసం మీరు చేసే ప్రణాళికలు కూడా మీ జీవితంలో మీరు మెరుగైన జీవితంలో అటు పోట్లు ఉంటాయి గెలుపు – ఓటమి ఏవి ఉండి పోవు కాబట్టి అన్నిటిని తట్టుకొని ఆటలోనే కాకుండా జీవితంలో కూడా నేర్చుకోవాలి క్రీడా కారులకు సూచించి క్రీడాకారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కథలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య,గ్రామ మాజీ సర్పంచ్ గజ్జెల స్వామి, ఉప సర్పంచ్ ఏజీబీ గణేష్,కథలా పూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, మండల రైతు సమితి సభ్యులు బద్దం మహేందర్, స్థానిక పాఠశాల అధ్యాపకులు మామిడిపల్లి శ్రీనివాస్,మూదాం ప్రవీణ్,క్రీడాకారులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం

## మరో దఫా ఉద్యమానికి సిద్ధంకండి



- ఇఫ్టూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే. విశ్వనాథ్..
- ఆర్జీ-2 ఏరియా ఇఫ్టూ నూతన కమిటీ ఎన్నిక..

యైటీంక్లయిన్ కాలని జనవరి 11 (జనంసాక్షి) : సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం మరో దఫా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఇఫ్టూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కే. విశ్వనాథ్ కోరారు. శనివారం కాలనీలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ నేటికీ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచలేదు. హంగు ఆర్భాటాల పేరిట అభివృద్ధి పేరిట కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్న సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడం కోసం ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదన్నారు. కనీసం వారికి వైద్య సదుపాయం అందించడంలో కూడా పూర్తిగా సవితి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. గత 18 రోజుల సమ్మె సందర్భంగా లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న ఒప్పందం కూడా అమలు చేయకుండా సింగరేణి యాజమాన్యం చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం మరో దఫా సమ్మె కైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. . సింగరేణిలో కలిసివచ్చే కాంట్రాక్టు కార్మిక సంఘాలతో ఐక్యంగా సింగరేణి యాజమాన్యంపై ఉద్యమించడానికి సిద్ధం కావాలని కాంట్రాక్టు కార్మికులందరికీ పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, డివిజన్ అధ్యక్షులుగా కే. సుజాత, ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఐలయ్య, సహాయ కార్యదర్శిగా సంపత్, కోశాధికారిగా రాజలింగం, కార్యవర్గ సభ్యులుగా నిర్మల, శ్రీను, స్వరూప, వి లక్ష్మి, మోహన్, శ్రీహరి, రాజేందర్‌నాయక్‌లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## బిజెపి పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షునిగా కొలకాని రాజు...



జమ్మికుంట, జనవరి 11 (జనం సాక్షి): జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు జమ్మికుంట పట్టణ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్న కి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి కి, జమ్మికుంట పట్టణ బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## సింగరేణిలో పని వేళలు మార్చవద్దని సీఐటీయూ వినతి



యైటీంక్లయిన్ కాలని జనవరి 11 (జనంసాక్షి) :

సింగరేణి వ్యాప్తంగా ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులలో పనివేళలు మార్చవద్దని సిఐటీయు ఆధ్వర్యంలో శనివారం కృషిభవన్‌లో ఓసీపీ-3 సేఫ్టి అధికారి పాపయ్య వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా యజమాన్యం డ్యూటీ సమయాలలో మార్పుల కొరకు ప్రయత్నం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారంగా, పాత పని వేళలు ఉండాలని కార్మికవర్గం అందరూ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. సమయాల మార్పులను వ్యతిరేకిస్తూ 138 సంవత్సరాలుగా చరిత్ర కలిగిన సింగరేణిలో డ్యూటీ సమయాలను మార్పును కార్మికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో సమయాల మార్పు చేయకూడదని కార్మిక కుటుంబ శ్రేయస్సు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు ఉన్నటువంటి డ్యూటీ సమయాలను యధావిధిగా కొనసాగించాలని యాజమాన్యాన్ని కోరారు.

## కుటుంబానికి భరోసా కల్పించిన కాంగ్రెస్ పార్టీ

### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు



వీణవంక జనవరి 11 (జనం సాక్షి)

వీణవంక మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేదుదుల పరమేశ్వర్ ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద ఇటీవల వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్ సహకారంతో దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్ రావడం జరిగింది .వీణవంక మండల కేంద్రంనికి చెందిన మేదుదుల పరమేశ్వర్ కు 250,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కును శుక్రవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కును లబ్ధిదారి కుటుంబానికి అందించారు. అనంతరం వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఎల్ఓసి చెక్కు అందుకున్న మేదుదుల పరమేశ్వర్ కుటుంబ సభ్యుల పక్షాన గ్రామ ప్రజల పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లు హుజురాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు వెళ్తున్నారని వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్.

## శతాధిక వృద్ధురాలి మృతి



సిరిసిల్ల టౌన్ జనవరి 11 (జనంసాక్షి)

సిరిసిల్ల బోయవాడకు చెందిన పంపరి బాలవ్వ అనే వృద్ధురాలు 110 సంవత్సరాలకు పైగా బతికి శనివారం రోజు మృతి చెందింది. ఆమెకు ఒక కుమారుడు, కూతురు, మనుమండ్లు, ముని మనుమండ్లు ఉన్నారు, కాగా వృద్ధురాలి కుమారుడు గత పది సంవత్సరాల క్రితమే గుండెపోటుతో మరణించగా మనుమండ్లు కిరణ్, పంపరి అర్జున్, శోభన్ లు ఆమె ఆలనా పాలనా చూశారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ చేసిన కేకే మహేందర్ రెడ్డి



ముస్తాబాద్ జనవరి 11 జనం సాక్షి
 ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి కనకయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని మొట్టమొదటి సారిగా గూడెం గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహం కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగింది, కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని వారి జీవితం అందరికీ ఆదర్శమని ఈ రోజు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం అనేకమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని ఆ మహనీయులలో వడ్డే ఓబన్న తొలితరం స్వాతంత్ర సమర యోధుడని, 1857 లో జరిగిన సిపాయిల పోరాట కంటే ముందస్తుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ కన్నమనేని చక్రధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యేళ్ల బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు మాజీ జెడ్పిటిసిలు యాదగిరిగౌడ్, గుండం నరసయ్య ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుర్ర సావిత్రి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అన్ని పార్టీల సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు వడ్డెర సంఘ నాయకులు శివరాత్రి కనకయ్య సూర కొమురయ్య వల్లపు రాజలింగం సూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి సన్మానం..

జగిత్యాల బ్యూరో , జనవరి 11,( జనం సాక్షి)
ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ రజియోద్దీన్ అక్తర్ జానీ ఎన్నికైన సందర్భంగా శనివారం ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్తర్ జానీ మాట్లాడుతూ. ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీమోద్దీన్, రెహమాన్, మదర్, ఫెరోస్, సల్లు, కలీమ్, ముఖిమ్, సుమేర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో నమూనా ఎన్నికల కార్యక్రమం..



మల్లాపూర్ జనవరి10 (జనంసాక్షి)
 మండలంలోని మోడల్ స్కూల్లో నమూనా ఎన్నికలు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఇందులో పిల్లలు నాయకులుగా కాంటెస్ట్ చేయడం మిగతా పిల్లలు వాళ్లని ఎన్నుకోవడం అసెంబ్లీ సాధారణ ఎన్నికలను తలపించేలా నిర్వహించారు ఉపాధ్యాయులు పిల్లలు తమ ఓటు హక్కుని ఉపయోగించుకున్నారు ప్రిన్సిపల్ భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల గురించి వాటి నిర్వహణ గురించి క్లుప్తంగా విద్యార్థుల కు తెలియపరచాలని ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. స్థానిక ఎస్సై రాజు , మండల అభివృద్ధి అధికారి శశి కుమార్ రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ ఆకుల తేజశ్రీ పాఠశాలను సందర్శించి వారు కూడా ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

## ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన విద్యార్థినులకు ఆర్థిక సహాయం

మల్లాపూర్ ,జనవరి 09(జనంసాక్షి)
ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన విద్యార్థినులకు ఆర్థిక సహాయం మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ నందు టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులు రామ నిఖిల మరియు మానాల సాయి హర్షిని ఇద్దరు విద్యార్థినిలు వాళ్ల తండ్రులను వేర్వేరు ప్రమాదాలలో కోల్పోవడం జరిగింది ఆ కుటుంబానికి బాసటగా మోడల్ స్కూల్ సిబ్బంది మరియు పిల్లలుకలిసి చెరో 12 వేల ఆర్థిక సహాయం చేశారు.మొత్తం 24 వేల ఆర్థిక సహాయాన్ని ప్రిన్సిపల్ భూమేష్ మరియు సిబ్బంది అందజేశారు .. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ వెంకటేష్ మధుమోహన్ షబ్బీర్ లో పాల్గొన్నారు.





## మల్లాపూర్ మండలంలో భాదిత కుటుంబాలను పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

 మల్లాపూర్ , జనవరి11 (జనంసాక్షి)
మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబీకుల ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారంరోజు పర మ ర్శించారు మండలంలోని రాఘవపేట చిట్టాపూర్ గుండంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన అడువాలా రాజన్న బొల్లె మల్కవ్వ సిహెచ్ సత్యమ్మ చిట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లాల రాజేష్ తండ్రి ఎలాల రెడ్డి గుండంపల్లి గ్రామానికి చెందిన గొర్రె రాజంలు ఇటీవల మరణించగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు బాధ్యత కుటుంబీకులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణరావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పొన్నాల అంజిరెడ్డి ,సి డి సి వాసి చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, కొత్తపెల్లి రాజేందర్ ,పెంచరాల చిన్నారెడ్డి కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు, అంతడుపుల నరసయ్య, సిరికొండ గంగారెడ్డి ,అంత డబ్బుల గంగాధర్ హరీష్ కాదు రాకేష్ ,రాజ్ కుమార్ ,నత్తి రాను , శివప్రసాద్, పెద్దాపురం రమేష్ ,తోట లక్ష్మారెడ్డి ,సిహెచ్ దశరథం గోల్కొండ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మల్లాపూర్ జనవరి10 (జనంసాక్షి)
 మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మెరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో, వాల్గొండా గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు వందలాది సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. కాగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.




## ఆర్ కె గ్రూప్ ఆఫ్ కళాశాలల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనం సాక్షి)
ఆర్ కె గ్రూప్ ఆఫ్ కళాశాలల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు.సుమారు వంద మంది విద్యార్థులు ముగ్గులు వేసారు. వీరిలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను కళాశాలల వారీగా ఆర్కే గ్రూప్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభను ఉపయోగించి వేసిన ఈ ముగ్గులు విభిన్న అంశాలను ప్రతిబింబించే లా ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్, శంకర్, నరేష్, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్,తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్, ఏ వో, మహిళా అధ్యాపకులు విజయలక్ష్మి, శ్రీవాణి ,మమత, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలి ఆర్టీవో అధికారులు

బిచ్కుంద జనవరి 11 (జనంసాక్షి)
కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారంగా జాతీయ రోడ్డు భద్రత ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలంలో గల రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత మరియు సంబంధిత అధికారులు వాహనదారులకు ప్రయాణికులను భద్రత విషయంలో ప్రతి ఒక్కరిని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ఆటోలకు కరపత్రాలు అంటించారు. అనంతరం మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి, రోడ్డు నియమనిబంధనలు పాటించాలని సూచించారు. ఇటి కార్యక్రమంలో కానిస్టేబుల్ గంగామనితో పాటు పోలీస్ సిబ్బంది వాహనచోదకులు, ప్రయాణికులు తదితరులు ఉన్నారు.



# దివ్యాంగుల కుటుంబానికి అండగా నేనున్నా..

- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..
- ప్రభుత్వం అన్ని వర్గాల వారికి చేయూత అందిస్తోంది..
- దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు..



గోదావరిఖని, జనంసాక్షి:
అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి బాసటగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ స్పష్టం చేశారు. గోదావరిఖనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, మరికొందరికి చెవిటి మిషన్లను అందజేశారు. సుమారు రూ.19 లక్షలకు పైగా వ్యయంతో స్థానికంగా ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన సైకిళ్లు, చెవిటి యంత్రాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. సమాజంలో అందరితోపాటు వీరిని సమానంగా చూడాలని పేర్కొన్నారు. దివ్యాంగుల నిర్ధారణ ద్వారా పర్సంటేజీ ఆధారంగా వారికి కావలసిన పరికరాలు అందిస్తున్నామని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న దివ్యాంగులకు వీలైనంత త్వరగా వారికి కావలసిన యంత్రాలను, సైకిళ్లను అందిస్తామని పేర్కొన్నారు. ఏ ఒక్కరు నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాలలో దివ్యాంగులకు డాక్టర్ల చేత ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి సర్టిఫికెట్ల ఆధారంగా ప్రభుత్వ ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం దివ్యాంగుల విషయంలో నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు. వారికి అండగా ఉండాలే కాని, ఇబ్బందులకు గురిచేయడం ద్వారా మనోధైర్యాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంప్ ఆఫీసులో తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలే పాలించే పాలకులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, డీబ్ల్యుఓ వేణుగోపాల్‌రావు, రామగుండం సిడిపిఓ అలేఖ్యపటేల్, ఎఫ్‌ఆర్‌ఓ స్వర్ణలత, డిసి పోషణ్ అభియాన్, అనిల్‌కుమార్, డీసీపీఓ కమలాకర్, సీఏ సాక్కి స్వప్న, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ జిల్లాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జనక్‌ప్రసాద్..

గోదావరిఖని, జనంసాక్షి:
ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ స్థానిక రామగుండం-1లోని జనక్‌భవన్ ఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీలు లక్ష్మీపతిగౌడ్, ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మండల, పట్టణ బిజెపి అధ్యక్షులను సన్మానించిన బిజెపి నాయకులు



సుల్తానాబాద్,జనవరి 11(జనంసాక్షి) :
భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ను,మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ను, బిజెపి నేతలుఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వచ్చే గ్రామపంచాయితీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలలో సుల్తానాబాద్ లో అధిక సంఖ్యలో స్థానాలు గెలుచుకునే విధంగా కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమములో సుల్తానాబాద్ బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, కందునూరి కుమార్, చిట్టవెని సదయ్య, శేఖర్ మాస్టర్, కొల్లూరి సంతోష్, మెండ శంకరయ్య, తోర్రికొండ సుదాకర్, వేముల శ్రీనివాస్, నల్లవేల్లి బాలకృష్ణ తదితరులు సన్మానించారు.

# నియోజకవర్గంలో నిర్దేశించిన ధరలకే ఇసుక విక్రయాలు

- రెండు ఇసుక రీచ్ అనుమతులు ఇచ్చిన జిల్లా కలెక్టర్



సుల్తానాబాద్,జనవరి 11(జనంసాక్షి) : ప్రజల గృహ అవసరాల నిమిత్తం అనుమతులు ఇచ్చిన రెండు ఇసుక రీచుల నుండే ఇసుకను నియోజకవర్గ వ్యాప్తంగా తరలించుకోవాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్బారెడ్డి లు తెలిపారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇసుక దుర్వినియోగం కావద్దన్న,లక్ష్యంతో ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇసుక ట్రాక్టర్ యజమానులు నేరుగా ప్రజలకు వారి గృహ అవసరాలకు తరలించాలని,జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ధరల ప్రకారం సరఫరా చేయాలని సూచించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించాలని ప్రభుత్వ సెలవు దినాలలో ఎట్టి పరిస్థితులలో ఇసుకను తరలించ వద్దని ఇసుక ట్రాక్టర్ యజమానులకు సూచించారు. నియోజకవర్గం లోని గట్టేపల్లి, నీరుకుల్ల, రెండు గ్రామాల లోనే ఇసుక రీచులుఏర్పాటు చేయడం జరిగిందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పెద్దపల్లి, ఒక ట్రాక్టర్ 1400 రూపాయలు జూలపల్లి, 1700 ఎలిగేడు, సుల్తానాబాద్, 1000 రూపాయలు ఓదెల,11.50 రూపాయలు కాల్వ శ్రీరాంపూర్, ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర మానేరు ప్రాంతం నుండి ఇసుక కు అనుమతులు లేకుండా ఇసుక తీసిన విక్రయించిన ,ట్రాక్టర్ యజమానులకు మొదటి దఫాగా 25 వేల రూపాయలు, రెండవ దఫాగా 50 వేల రూపాయలు, మూడోసారి పట్టు పడితే ట్రాక్టర్ సీజ్ చేస్తామని తెలిపారు, ఇసుక తరలింపులో రెవెన్యూ ,పోలీస్ మైనింగ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లు ఎప్పటికప్పుడు పకడ్బందీగా వ్యవహరిస్తారని జిల్లా వ్యాప్తంగా సుల్తానాబాద్ మండలం అంతర్గాం మంథని ముత్తారం 4 ప్రదేశాలలో మాత్రమే ఇసుక రీచ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ట్రాక్టర్ ఉన్న ఏ వ్యక్తి అయినా ఈ రీచులనుండి తమ సొంత అవసరాలకు తరలించుకు పోయే అవకాశం జిల్లా కలెక్టర్ కల్పించారని, ప్రజలు ఇది గమనించాలని , ప్రతి ట్రాక్టర్ యజమాని విధిగా ఇంజన్ ఇసుక డబ్బా కు పేపర్లు కలిగి ఉండాలని , డ్రైవర్ కు విధిగా లైసెన్స్ ఉండాలని సూచించారు. ఇసుక వాగు నుండి ఎక్కడికి తరలిస్తున్నారు అనే రికార్డు రెవెన్యూ సిబ్బంది ప్రతిరోజూ నమోదు చేసుకుంటారని విధిగా నిర్దేశించిన ప్రదేశానికి తరలించాలని ఇతర ప్రదేశాలకు తరలిస్తే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. నిబంధనలు ఎవరు అధికమించవద్దని ఇసుక ట్రాక్టర్ యజమానులు సహకరించాలని కోరారు.

## సుభాష్ నగర్ లోముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు



సుల్తానాబాద్,జనవరి 11(జనంసాక్షి) : పట్టణం లో ని 6 వ వార్డు సుభాష్ నగర్ లో డా. బీ ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆరెపల్లి రాహుల్ కార్యవర్గం ఆధ్వర్యంలో మహిళా సోదరిమనులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విజేతలు గా మొదటి బహుమతి కొండ్ర జ్యోత్స్న, రెండవ బహుమతి న్యాతరి చిన్ని -భాగ్య లక్ష్మి, మూడవ బహుమతి గా చిలుముల సలోని -సోనీ, నాల్గవ బహుమతి శనిగరపు సుజాత,ఐదవ బహుమతి న్యాతరి సాయి ప్రియ గెలుచుకున్నారు. గెలుపొందిన విజేతలకు కీ. శే. ఆరెపల్లి రత్నయ్య కుమారుడు ఆరెపల్లి సుహాన్ రాజ్, హేమన్ రాజ్ నగదు బహుమతి ఇవ్వడం జరిగింది... పాల్గొన్న ప్రతి ఒక్కరికి అంబేద్కర్ సంఘం తరుపున బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజి వార్డు సభ్యులు న్యాతరి ప్రభాకర్,ఆరెపల్లి జైకర్,సి ఎ అంజలి , సంఘం ఉపాధ్యక్షులు న్యాతరి కాళీ చరణ్, ఆరెపల్లి రాకేష్, కల్వల రాజు, ప్రధానకార్యదర్శి లు వెంకటేష్, చిలుముల ప్రదీప్, సంయుక్త కార్యదర్శి తాండ్ర ప్రశాంత్, తిరుపతి, కోశాధికారి - న్యాతరి మోహన్, చిలుముల ప్రణయ్,కార్యవర్గ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు



పెద్దపల్లి,జనవరి 11(జనంసాక్షి) : మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి అన్నారు. శనివారం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డే ఒబన్న జీవిత ప్రస్థానాన్ని సిబ్బంది చదివి వినిపించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి మిత్రుడు, జీవితం లోనూ, పోరాటం లోనూ , మరణం లోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఈరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. 1807 సంవత్సరం జనవరి 11న వడ్డె ఓబన్న జన్మించారు. చిన్నప్పటి నుంచి నరసింహ రెడ్డి తో స్నేహం మొదలై మరణం వరకు కొనసాగిందని అన్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం రైతులపై అధికంగా పనులు విధిస్తే 1845 లో సైరా నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమ ప్రారంభమైందని, వడ్డె ఓబన్న ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, బ్రిటిష్ పాలకులతో వీరోచితంగా పోరాడారని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డె ఓబన్న జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వడ్డెర సంఘం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మివెంటే



పెద్దపల్లి,జనవరి 11(జనంసాక్షి) : విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ అన్నారు. పెద్దపల్లి లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో బుధవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, ఎంబీఏ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే జీనసిస్ (జన్సిస్) 2కె 24 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని దానికోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా దోహద పడుతాం అని అన్నారు. దీనికోసం గత కొద్ది మాసాలుగా ఎంబీఏ విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్, ఇండస్ట్రియల్ విజిట్, గ్రూప్ డిస్కషన్, డిబేట్స్, సెమినార్స్ పలు కార్యక్రమాలు నిర్వహించి సాంకేతికపరంగా విద్యార్థులను ఎంతో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు దీనికి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని నిరంతర తపనతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. తమ యొక్క కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి- చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యచరణలో తమ యొక్క కళాశాలకు నాట్ బర్ంం గ్రేడ్ సాధించడం జరిగిందని అంతేకాకుండా ఇటీవల యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ వారు తమ కళాశాలకు అటానమస్ స్టేటస్ ఐదు సంవత్సరాల గాను ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా తమ యొక్క కళాశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని దీనిని రానున్న కాలంలో విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఏవో సురేష్, రాజిరెడ్డి, ఎంబీఏ హెచ్ ఓ డి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ అంబిక, రామ్మోహన్, రమేష్, శ్రావణి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



## గోదా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

సుల్తానాబాద్,జనవరి 11(జనంసాక్షి) : పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసంను పురస్కరించుని ఆలయ కమిటీ నిర్వహించిన గోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పాల్గొని,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళీ,అర్చకులు శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# 'గీతాంజలి'లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రామడుగు(జనంసాక్షి): రామడుగు మండల రుద్రారం గ్రామంలోని గీతాంజలి మోడల్ స్కూల్ ఆధ్వర్యములో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజశేఖర్ సంక్రాంతి యొక్క విశిష్టత గురించి మాట్లాడుతూ సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతిగా పిలుస్తారని, సంక్రాంతి ముందు రోజు వచ్చే పండుగ భోగి తర్వాత రోజు కనుమ అని వివరించారు.రంగు రంగుల ముగ్గులు వేయడం జరిగింది సంక్రాంతి యొక్క గొప్పతనం వివరిస్తూ వివిధ నృత్యాలు, నాటకా ప్రదర్శనలు చేశారు. కార్యక్రమములో రుద్రారం మాజీ ఏంపీటీసీ గుర్రం దేవిక రాజశేఖర్, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు

## రజకుల మనోభావాలు దెబ్బతీసిన సినీ రచయితపై కఠిన చర్యలు తీసుకోవాలి

వేములవాడ(జనం సాక్షి):
ఇటీవల ప్రసారమైన ఓ న్యూస్ ఛానెల్ డిబెట్ లో సినీ రచయిత త్రిపురనేని చిట్టిబాబు రజక కులస్తులను కించపరిచే విధంగా మాట్లాడాడని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ సూచన మేరకు ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మడేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి సతీష్ లతో పాటు ఆయా మండలాలకు చెందిన నాయకులు వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డికి పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్పూర్తితో సగర్వంగా జీవిస్తున్న రజకులను కించపరిచేలా డిబేట్ లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేసి, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రజక జాతికి చిట్టిబాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన రజక సంఘం నాయకులు మొగిలి అంజయ్య, సుద్దాల నర్సయ్య, నేరెళ్ళ నర్సయ్య, నరేష్, నేరెళ్ళ శ్రీనివాస్, మొగిలి చంద్రశేఖర్, కాసర్ల శ్రీనివాస్, మొగిలి రమేష్, రేవంత్, కుంటయ్య తదితరులు పాల్గొన్నారు.





# వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం..

**- ముఖ్యమంత్రి ఆదేశాలతో అంతర్గాంలో 108 వాహనం ఏర్పాటు..**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..**

రామగుండం, జనంసాక్షి:
అంతర్గం మండల పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసామని.నియోజకవర్గంలోని ప్రజలకు పూర్తి వైద్య సేవలు అందించటమే తన లక్ష్మమని. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు.శనివారం అయన చేతులమీదుగా అంతర్గాం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 108 వాహనాన్ని అయన స్వయంగా నడిపి ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ప్రభుత్వ అంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా. రామగుండం అభివృద్ధి కోసం బట్టి విక్రమార్క. శ్రీధర్ బాబుల చొరవతో ప్రత్యేక నిధులు తుసుకువచ్చామని అన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క.శ్రీధర్ బాబులకు రామగుండం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నమ్మన్నారు.ఇంటి ఇంటికి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల క్షేమము కోసం వైద్యులు. ఆశ వర్కర్లు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక రెసిడెన్షియల్ స్కూల్లలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి, మండల వైద్య అధికారులు. సిబ్బంది.మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షులుగా రాపెల్లి శ్రీధర్



వేములవాడ(జనంసాక్షి):వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులుగా రాపల్లి శ్రీధర్ నియామకం చేశారు. శనివారం బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యకతనలో రానున్న మున్సిపల్ ఎన్నికల బలోపేతం లక్ష్యంగా వేములవాడ పట్టణం కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులుగౌ, డాక్టర్ రాపెల్లి శ్రీధర్ ను పట్టణ అధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇంత బాధ్యత ఉంచి నా నియామకానికి సహకరించిన గౌరవ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , చెన్నమనేని వికాస్ బాబు, కుమ్మరి శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,,జిల్లా నాయకులు , అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోలా కృష్ణ మూర్తి,, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, బండ మల్లేశం, వైబావ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏడీఈ వెంకటేశ్వర్లును సన్మానించిన ఇప్టా..



గోదావరిఖని, జనంసాక్షి:
గోదావరిఖనికి బదిలీపై వచ్చిన విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లును ఇప్టా ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి, ఏపీఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా, కోల్ ఇండియాస్థాయి క్రీడాకారులు, కళాకారులు చంద్రపాల్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛ మందించి, శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతవాసి అయిన వెంకటేశ్వర్లు ఎంతో సౌమ్యుడని, ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలలో..వివిధ హెూదాలలో విధులు నిర్వహించారన్నారు.తిరిగి మన ప్రాంతానికి బదిలీపై రావడం ఆనందదాయకమన్నారు. ఆయన ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఇటీవలనే నల్ల వజ్రం పురస్కారం అందుకోవడం విశేషమన్నారు.రామగుండం ప్రాంత విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## బాలుని వైద్య ఖర్చులకు రూ.2500 ఆర్థిక సహాయం..



గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక బస్టాండ్ కాలనీకి చెందిన దోనుగు రవీందర్-సృజన దంపతుల కుమారుడు 8 సంవత్సరాల దోనుగు హర్షవర్ధన్ కొన్ని ఏళ్ల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా, గోదావరిఖని తిలక్‌నగర్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పాకలపాటి శాంతి లత- కిరణ్ కుమార్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని. శనివారం గోదావరిఖని బస్టాండ్ కాలనీలో హర్షవర్ధన్ నానమ్మ మల్లమ్మకు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, హర్షవర్ధన్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం గా 2500 రూపాయలను శాంతి లత అందించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్, సామాజిక సేవకుడు డా, దేవి నర్సయ్య, ముల్కల ప్రసాద్, తాళ్ల సంపత్, తాటిపాముల దత్తాద్రి, గాదం శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.